
నల్లగొండలోని మునుగోడు రోడ్డు ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నల్లగొండలో ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి కోమటిరెడ్డి

రామన్నపేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చందంపేట : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నిడమనూరు ఈద్గా వద్ద ముస్లింలకు ఈద్ ముబారక్ తెలియజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

చండూరు : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో బక్రీద్

జిల్లావ్యాప్తంగా సంబురాలు.. ఈద్గాల వద్ద ప్రార్థనలు

ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్‌ను శనివారం జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో గల ఈద్గా వద్ద నిర్వహించిన వేడుకకు ముస్లింలు పెద్దఎత్తున తరలిరావడంతో సందడి నెలకొన్నది. మతపెద్ద మహ్మద్ ఎహసానుద్దీన్ సామూహిక ప్రార్థనలు చేయించి ఖురాన్‌లోని అంశాలను ప్రసంగించారు. అంతకుముందు చిన్నారుల నుంచి పెద్దల వరకు ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంతోపాటు జిల్లావ్యాప్తంగా మసీదుల్లో ప్రార్థనలు జరిగాయి. ఆ తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మునుగోడు రోడ్డులోని ఈద్గా వద్ద మంత్రి కోమటిరెడ్డి వేడుకలకు హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముస్తాబ్ అలీ, పీస్ కమిటీ సభ్యుడు హఫీజ్ ఖాన్, మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

–నెట్‌వర్క్ నమస్తేతెలంగాణ, జూన్ 7

'దర్వేశిపురం' ఉత్సవాలు పరిసమాప్తం

చివరి రోజు మంత్రి కోమటిరెడ్డి పూజలు

నల్లగొండ సిటీ, జూన్ 7 : కనగల్ మండలం దర్వేశిపురంలో రెండ్రోజులపాటు జరిగిన రేణుకా ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం అయ్యాయి. చివరిరోజు శనివారం ఉదయం ఆలయం వద్ద 108 కలశాలతో అష్టోత్తర శతాఘటాభిషేకంతో పాటు మహాపూర్ణాహుతి, త్రిశూల స్నానం, నీరాజన మంత్ర పుష్పం నిర్వహించారు. సాయంత్రం దర్వేశిపురం, పర్వతగిరి, కుమ్మరిగూడెం, మంచినీళ్లబావి గ్రామాలకు చెందిన మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి బోనాలు సమర్పించారు. చివరిరోజు వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈఓ జిల్లేపల్లి జయరామయ్య, గుమ్ముల మోహన్‌రెడ్డి, నర్సింగ్ శ్రీనివాసగౌడ్, గోలి జగాల్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రంగౌడ్, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మెమెంటోలు అందిస్తున్న బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు

ముగిసిన బ్యాడ్మింటన్ కోచింగ్

మిర్యాలగూడ, జూన్ 7: పట్టణంలోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారటీ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ శిబిరం ముగిసినట్లు జిల్లా కోచ్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు మెమెంటోలు అందించి సత్కరించినట్లు చెప్పారు. క్రీడాకారులకు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీషర్ట్స్, మెటీరియల్స్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ అంజయ్య, డాక్టర్ అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రశాంత్, నవీన్‌కుమార్, ఎంబీఏ ప్రెసిడెంట్ విక్రాంత్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సికిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐతోనే బడుగుల సమస్యలు పరిష్కారం

ఎమ్మెల్సీ నెల్లికంటి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యం

వేములపల్లి, జూన్ 7: అసమానతలు లేని సమసమాజ స్థాపనకు సీపీఐ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో 7వ మండల మహాసభ జిల్లా యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బడుగుల సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతున్నట్లు తెలిపారు. సమాజంలో అసమానతలు, దోపిడీల అంతం సీపీఐతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు మద్దిరాల రంగారెడ్డి, అంజనపల్లి రామలింగం, శాంతమ్మ, ఉదయ్, శ్రీనివాస్‌రెడ్డి, పుట్టల నాగయ్య, కృష్ణ, వల్లంపట్ల వెంకన్న, సుధాకర్ సత్యం పాల్గొన్నారు.

తెల్దేవర్‌పల్లి అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

చందంపేట, జూన్ 7 : చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శనివారం గ్రామంలో సీతారాముల శివాంజనేయ స్వామి నూతన ఆలయ ప్రతిష్ఠాపనలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్దేవర్‌పల్లి గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ముత్యాల సర్వయ్యయాదవ్, నున్సావత్ పార్వతీచందూనాయక్, గోవిందయాదవ్, జైపాల్‌రెడ్డి, మహాలక్ష్మయ్య, కిన్నెర హరికృష్ణ, బద్యానాయక్, మల్లారెడ్డి, గిరి, పచ్చిపాల కృష్ణ, లక్ష్మానాయక్, శంకర్‌నాయక్, సోమానినాయక్, ఈదయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

ఇండ్ల పట్టాల మంజూరు పత్రాల పంపిణీ

తిరుమలగిరి(సాగర్), జూన్ 7: పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బోయగూడెంలో 226 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రుణ మాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే వంటగ్యాస్, పేదలకు సన్నబియ్యం అమలుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, తహసీల్దార్ అనిల్‌కుమార్, సాగర్‌రెడ్డి, పెద్దిరాజు, కృష్ణానాయక్, రాఘవరెడ్డి, వల్లభ రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

మిర్యాలగూడ, జూన్ 7 : పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం, పట్టణానికి చెందిన 300 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరుడికి బీఆర్ఎస్ నేతల పూజలు

పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల, భిక్షమయ్యగౌడ్

కంఠమహేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ నేతలు

మర్రిగూడ, జూన్ 7 : మండలంలోని యరగండ్లపల్లిలో గల సురమాంబ సహిత కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శిఖరకలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆలయ పునర్నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అతిథులను కమిటీ సన్మానించింది. బీఆర్ఎస్ నాయకుడు వల్లంల విమల–సంతోష్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.

సీపీఐ మండల కార్యదర్శిగా బుర్ర శేఖర్

బుర్ర శేఖర్

మర్రిగూడ, జూన్ 7 : సీపీఐ మండల కార్యదర్శిగా మండలంలోని కొట్టాలకు బుర్ర శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం శుక్రవారం నిర్వహించిన సీపీఐ 15వ మండల మహాసభలో నియామక పత్రం అందించినట్లు శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా ఈదుల భిక్షం రెడ్డి, బూడిద సురేశ్, ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్, జక్కల అంజయ్య, ఇస్కిల్ల మహేందర్ ఎంపికైనట్లు వెల్లడించారు.

'మూసీ'కి గోదావరి జలాలు అందించాలి : చెరుపల్లి

మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు సీతారాములు

చిట్యాల, జూన్ 7 : మూసీని ప్రక్షాళన చేసి పరీవాహక ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి ఆరునూరైనా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారని, మూసీ సుందరీకరణ పనుల పేరుతో కాకుండా కాలుష్య నివారణకు కృషి చేసి గోదావరి జలాలను అందించాలని కోరారు. రామన్నపేటలో అదానీ సిమెంట్ కంపెనీ విషయంలో మండల ప్రజల ప్రజాభిప్రాయ సేకరణ మీటింగ్‌లో ప్రజలు ఉముక్తకంఠంతో వ్యతిరేకించి నిరసనలు తెలిపినా ఇప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ప్రకటనలు చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆసరా పెన్షన్ రూ. 4వేలు, ప్రతి మహిళకు నెలకు రూ. 2,500లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, జిట్ట స్వామి, కృష్ణ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా భాస్కరాచారి

చందంపేట(దేవరకొండ), జూన్ 7: బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన భాస్కరాచారి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌కు చందుపట్ల విద్యార్థులు

నకిరేకల్, జూన్ 7 : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్)కు మండలంలోని చందుపట్ల జెడ్పీహెచ్ఎస్ 8వ తరగతికి చెందిన వద్ది వెన్నెల, పిల్లి శిరీష ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శనివారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం సైదులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, పద్మ, వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ భూములకు కౌలు వేలం

నిడమనూరు, జూన్ 7 : మండలంలోని ముప్పారంలో గల వేంకటేశ్వర స్వామి దేవస్థానం, పార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయ భూముల బహిరంగ కౌలు వేలాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బహిరంగ వేలంలో పాల్గొన్న పలువురు వేలందారులు వేంకటేశ్వర స్వామి ఆలయ భూములు 64 ఎకరాలకు గానూ సాలీనా కౌలు వేలం రూ.10.20 లక్షలు, రామలింగేశ్వరస్వామి ఆలయ భూములు 12 ఎకరాలకు రూ.4.50 లక్షలకు వేలం దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు యడవల్లి విజయ్‌కుమార్ రెడ్డి, సుంకి మల్లప్ప, నాయకులు పాల్గొన్నారు.

హాలియా, జూన్ 7 : అనుముల మండలం పేరూరులోని భువనేశ్వరి సమేత స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయ భూములకు ఈ నెల 16న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వెంకటనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గలవారు ప్లాట్‌కు రూ.10 వేల చొప్పున డీడీ చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. వేలం పాల్గొనేవారు, వారి కుటుంబ సభ్యులు దేవస్థానానికి బకాయిలు ఉండరాదని తెలిపారు.

సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శాలిగౌరారం, జూన్ 7 : మండలంలోని గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–2001లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎస్ఐ

కేతేపల్లి, జూన్ 7 : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ఎస్ఐ శివతేజ్ సూచించారు. జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొప్పోలులో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘువీర్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పీఈటీ రవి, సైదులు, మహేందర్ పాల్గొన్నారు.

సమాజ చైతన్యానికి రచనలు దోహదం

సినీ విమర్శ అవార్డు గ్రహీత పురుషోత్తమాచార్యులు

రచనలను ఆవిష్కరిస్తున్న పురుషోత్తమాచార్యులు తదితరులు

రామగిరి, జూన్ 7 : సమాజ చైతన్యానికి రచనలు దోహదపడుతాయని జాతీయ సినీ విమర్శ అవార్డు గ్రహీత డా.పురుషోత్తమాచార్యులు పేర్కొన్నారు. నల్లగొండ చెందిన రచయిత, ప్రభుత్వ అధ్యాపకుడు డా.తండు కృష్ణ కౌండిన్య రచించిన 'నెరుసు, మెర' రచనలను శనివారం స్థానిక ఎన్జీ కళాశాల సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాహిత్య పురోగమనానికి విమర్శ అవసరమని, పుస్తక రచన సారాన్ని పాఠకులకు అందించడంలో విమర్శ దోహదం చేస్తుందన్నారు. కవులు, రచయితలు మేరెడ్డి యాదగిరి రెడ్డి, పగడాల నాగేందర్, మునాస వెంకట్, సాగర్ల సత్తయ్య, రావిరాల అంజయ్య, మాదగోని శంకరయ్య, బైరెడ్డి కృష్ణారెడ్డి, కత్తుల శంకర్, రామకృష్ణ, బండారు శంకర్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

పెద్దవూర, జూన్ 7: మండల కేంద్రంలోని ఎమ్మార్పీ భవనంలో శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యుపీఎస్ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను ఎంఈవో రాము పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


అవార్డు స్వీకరిస్తున్న గణేశ్

గణేష్‌కు దళిత రత్న అవార్డు

చిట్యాల, జూన్ 7 : మండలంలోని పెద్దకాపర్తికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్‌మాదిగకు రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డు ప్రకటించింది. శనివారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ఆయన డాక్టర్ అంబేద్కర్, జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేశ్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఎస్సీ వర్గీకరణ, వికలాంగుల పెన్షన్ల పెంపునకు జరిగిన పోరాటాలతోపాటు మలిదశ తెలంగాణ ఉద్యమంలో గణేశ్ చురుకైన పాత్ర పోషించారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

పెద్దవూర : చిన్నగూడెంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో రాము

బడిబాట కార్యక్రమంలో ఎంఈవోలు, హెచ్ఎంలు

చందంపేట, జూన్ 7 : బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిత్రియాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు నాగేశ్వర్‌నాయక్, ఠాకూర్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నగూడెంలో బడిబాట..

పెద్దవూర, జూన్ 7: మండలంలోని చిన్నగూడెంలో ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాము మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దకాపర్తి, గుండ్రాంపల్లిలో..

చిట్యాల, జూన్ 7 : బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెద్దకాపర్తి, గుండ్రాంపల్లిలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి అడ్మిషన్లు స్వీకరించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం లుకేందర్‌రెడ్డి, భవానీ, గ్రామపెద్దలు ఆవుల జానయ్య, నీలకంఠం నరేశ్, చంద్రమౌళి పాల్గొన్నారు.

తాటికల్‌లో..

నకిరేకల్, జూన్ 7 : తాటికల్‌లో ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు శనివారం బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఎంఈఓ నాగయ్య, ఇన్‌చార్జి హెచ్ఎం వెంకన్న, హెచ్ఎం రమణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముకుందాపురంలో..

నిడమనూరు, జూన్ 7 : చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించి వాటి బలోపేతానికి సహకరించాలని ముకుందాపురం అంగన్‌వాడీ టీచర్ అంబటి మణెమ్మ కోరారు. శనివారం గ్రామంలో తల్లిదండ్రులతో కలిసి బడిబాట ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

నకిరేకల్ : తాటికల్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

చెత్త తరలింపులో నిర్లక్ష్యం తగదు

మిర్యాలగూడ, జూన్ 7: పట్టణంలో పలు వార్డుల నుంచి సేకరిస్తున్న చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్‌యార్డుకు తరలించే క్రమంలో చెత్త రోడ్లపై పడి ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరశురాములు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చెత్తను ట్రాక్టర్లలో తరలిస్తున్న సమయంలో నిర్లక్ష్యం చేయకుండా చెత్తపై పట్టాలు కట్టి గాలికి ఎగిరిపడకుండా చూడాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
సూచనలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638